ప్రజాశక్తి

గురువారం 23 జనవరి 2025 | 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కార్మికోద్యమ రథ సారధి వి. శ్రీహరి..!

నెల్లూరు ఉద్యమంలో కీలక పాత్ర

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వెలగపూడి శ్రీహరి ఒంగోలు సమీపంలోని పెళ్లూరు గ్రామంలో కృష్ణమూర్తి, రుక్మిణమ్మ దంపతులకు 1935 సెప్టెంబర్ 21న జన్మించారు. కావలిలో ప్రాథమిక విద్య పూర్తి చేసి, అనంతరం నెల్లూరుకు వచ్చారు. విఆర్ కాలేజీలో చదువుకున్నారు. చిన్ననాటి నుంచి వామపక్ష భావాలున్న ఆయన కమ్యూనిస్టుగా మారారు. కావలిలోని డిఆర్ విశ్వోదయ సంస్థల్లో డిగ్రీ పూర్తి చేశారు. కావలిలోనే ఎఐఎస్ఎఫ్ నాయకునిగా మారారు. జవహర్ భారతి కాలేజీలో పిజి చేశారు. కావలిలో విద్యుత్‌శాఖలో ఉద్యోగం సాధించారు. 1955, 1957,1962 ఎన్నికల్లో కార్యకర్తగా పనిచేశారు. ఆ సమయంలో భూస్వాములను ఎదిరించి నిలబడ్డారు. కమ్యూనిస్టు పార్టీలు విడిపోయిన తరువాత సిపిఎం నిర్వహించిన జనశక్తి ఉప సంపాదకులుగా ఆయన విజయవాడలో చేరారు. పార్టీ అవసరాల రీత్యా మళ్లీ కావలికి వచ్చారు. 1970లో సిఐటియు ఆవిర్భావం తర్వాత దానికి నాయకత్వం వహించారు. విద్యార్థి, యువజన ఉద్యమానికి ఆయన సలహాదారులుగా వ్యవహరించారు. నెల్లూరు నగరంలో నక్సలైట్స్‌కు, సిపిఎంకు నిత్యం వివాదాలే. సిపిఎం నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా నెల్లూరు నగరంలో నక్సలైట్స్ పనిచేశారు. కొందరు ముఖ్యనాయకులను హత్య చేశారు. కార్మిక సంఘంలో నక్సలైట్స్ బలపడడానికి చేసిన ప్రయత్నాలను వ్యూహాత్మకంగా శ్రీహరి నాయకత్వంలో తిప్పికొట్టారు. 1970లో నెల్లూరులో స్పిన్నింగ్ మిల్లు ప్రారంభించారు. కార్మికులకు కనీస వేతనాలు లేవు.. పర్మినెంట్ చేయలేదు. పనిగంటలు లేవు. ఈ నేపథ్యంలో అక్కడ సిఐటియు ప్రారంభించారు. ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో పోటీ యూనియన్ పెట్టించే ప్రయత్నం జరిగింది. అనేక దఫాలు ఉద్యమాలు చేశారు. 1972లో యాజమాన్యం దిగి వచ్చి కార్మికులకు వేతనాలు, పర్మినెంట్, పనిగంటల విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చింది. ఈ ఉద్యమంలో శ్రీహరి గొప్ప పాత్ర నిర్వహించారు. జైలు జీవితం అనుభవించారు. 1974లో ఐఎన్‌టియుసి దాడులకు దిగింది. సిఐటియు నాయకులను హత్యచేసింది. ఈ కేసులోని శ్రీహరిపై కేసు పెట్టారు. ఈ ఉద్యమంతో నిప్పో పరిశ్రమతోపాటు, అనేక చోట్ల సిఐటియు బలమైన కార్మిక సంఘంగా రూపు దిద్దుకుంది. లారీ,రైసు మిల్లు, ప్రయివేటు బస్సు కార్మికులు, సినిమా హాళ్లలో పనిచేసే కార్మికులు, సిఐటియు జెండా పట్టారు. ఇందుకు నాయకత్వం వహించింది శ్రీహరి. 1975లో కేంద్రం ఏమర్జెన్సీ విధించింది. అప్పటి జిల్లా కార్యదర్శి జక్కా ▶ 2లో

కార్మికోద్యమానికి రథసారధిగా...రాష్ట్రంలో కీలకమైన కార్మికనేతగా పేరు తెచ్చుకున్న వి. శ్రీహరి ఉద్యమ ప్రస్తానం నెల్లూరు జిల్లాతోనే ముడిపడింది. జక్కా వెంకయ్యతో కలిసి ఆయన అనేక ఉద్యమాలకు రూపకల్పన చేశారు.. విద్యార్థి నాయకులుగా..యువజన నేతగా..కార్మికవర్గానికి మార్గదర్శకునిగా అనేక పాత్రలు పోషించారు..నెల్లూరు జిల్లాలో అందరూ ఆయనను శ్రీహరన్న అంటూ ఆప్యాయంగా పిలిచేవారు. సామాజినక ఉద్యమాలు... భూపోరాటాలు,.. కార్మిక ఉద్యమాలతో ఆయనకు విడదీయరాని అనుబంధం... బక్కపలుచుగా ఉండే ఆయన మాటలతో రాజకీయ ప్రత్యర్థులకు చెమటలు పట్టించేవారు.. ఆయన రచనల తో ప్రభుత్వాలను నిలదీసేవారు..ఒంగోలు జిల్లా సమీపంలోని పెళ్లూరు గ్రామంలో 1935 సెప్టెంబర్ 21న జన్మించిన ఆయన చివరి వరకు పేదల కోసమే జీవించి 2012 ఫిబ్రవరి 14న కన్నుమూశారు..



వి. శ్రీహరి



కాంగ్రెస్ నాయకుల నిరసన ప్రదర్శన

అమిత్ షా రాజీనామా చేయాల్సిందే..!

'జైబాపు-జై భీమ్-జై సంవిధాన్'లో కాంగ్రెస్ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆ పదవికి రాజీనామా చేయాలని, లేదంటే దేశం క్షమించదని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉడత వెంకట్రావు పేర్కొన్నారు.ఎఐసిసి , పిసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జైబాపు-జై భీమ్- జై సంవిధాన్ కార్యక్రమం లో భాగం గా విఆర్‌సి సెంటర్లోనే అంబేద్కర్ విగ్రహం వద్దకు వివిధ డివిజన్ల నుంచి పాదయాత్రగా చేరుకుని నిరసన చేపట్టారు. బుధవారం నగరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉడత వెంకట్రావు యాదవ్ మాట్లాడుతూ పార్లమెంటులో అంబేద్కర్‌పై అమిత్ షా మాట్లాడిన ▶ 2లో



సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నెల్లూరు రూరల్లో ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు ▶ 8లో

ఇంటింటా సిపిఎం ముమ్మర ప్రచారం



మాట్లాడుతున్న అదనపు కమిషనర్ నందన్

ట్రేడ్ అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ పరిధిలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు చేసుకునే ప్రతి ఒక్కరికి ట్రేడ్ లైసెన్సులపై అవగాహన కల్పించి, తప్పనిసరిగా వారు పొందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ నందన్ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్ విభాగంతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యాపారానికి ట్రేడ్ లైసెన్స్ అందించి వాటిని ఎం.ఎస్.ఎం.ఈ సర్వేలో పొందుపరచాలన్నారు. కమర్షియల్ ట్రేడ్ లైసెన్స్ లను గుర్తించి, నోటీసులను జారీ చేసి ఫిబ్రవరి లోపు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని, మార్చి నెల అనంతరం అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ముందుగానే ట్రేడ్ లైసెన్సులు మంజూరు అయ్యేలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. చెత్త తరలింపు వాహనాలకు ▶ 2లో

వ్యక్తి దారుణ హత్య ▶ 3లో

మహిళల సంరక్షణకు పటిష్ట చర్యలు ▶ 8లో

దోమల నివారణలో ప్రభుత్వం విఫలం ▶ 2లో

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు

వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడుగా ప్రసిద్ధి గాంచిన గిడుగు రామమూర్తి పంతులు 85వ వర్ధంతిని అన్నమయ్య సాహిత్య సేవా వేదిక, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగినది. సభలో వక్తలు మాట్లాడుతూ వాడుక భాషోద్యమానికి సారథ్యం వహించి, వాడుక భాషలోనే ప్రజల వ్యవహారాలన్నీ జరగాలని లక్ష్యంగా చేసుకుని, దానికోసం గ్రాంథిక భాషావాదులతో తగవులు పడి చివరకు విజయాన్ని సాధించిన వైతాళికుడు గిడుగు అని కొనియాడారు. సవర భాషను నేర్చుకుని లిపిని రూపొందించి సవర భాషలో చదువులు నేర్పిన గొప్ప గురువు గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారు. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కందుకూరు పట్టణంలోని విజయ కాంప్లెక్స్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక అధ్యక్షులు స్నేహ మధురిమల రచయిత ఇనకొల్లు మస్తానయ్య, శ్రీ అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక కార్యదర్శి నా మంచి మాట శతక కవి శేషగిరిరావు, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు కిషోర్, ప్రముఖ జానపద కళాకారులు, తెలుగు విశ్వవిద్యాలయ అవార్డు గ్రహీత కిన్నెర బ్రహ్మయ్య, షైన్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ రహీం, రిటైర్డ్ తెలుగు భాషా పండితులు జి.వెంకటస్వామి, కళాభిమాని షేక్ సలాం ఉన్నారు.



గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

కార్మికోద్యమ రథ సారధి వి.శ్రీహరి..!

మొదటి పేజీ తరువాయి

వెంకయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు. అండర్ గ్రౌండ్ వెళ్లిన శ్రీహరి. నెల్లూరు జిల్లాలోని యువజన, కార్మిక ఉద్యమ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారు.

బలమైన సిఐటియు కార్మిక నేతగా..!

నెల్లూరు జిల్లాలో సిఐటియు బలమైన కార్మిక సంఘంగా మారడానికి శ్రీహరి చేసిన కృషిని ఆపార్టీ నాయకులు ఇప్పటికీ ప్రశంసిస్తారు. కార్మికులు నిర్వహించిన ఉద్యమాలు, సాధించిన విజయాలను గుర్తించిన అందరూ కార్మికులు సిఐటియు కార్యాలయాలనికి వరుస కట్టారు. ప్రయివేటు బస్సు కార్మికులు, ఆర్‌టిసి కార్మికులు, హమాలీ, ముఠావర్కర్స్, ఎఫ్‌సిఐ గోడౌన్ కార్మిక సంఘా లుగా ఏర్పడ్డాయి. ఈ విషయంలో శ్రీహరి నిర్వహించిన పాత్ర గొప్పదనే చెప్పాలి. సామాజిక విషయాల పట్ల ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. మైపాడు బీచ్‌లో చంద్రికారాణి, కళారాణి అనే ఇద్దరు యువతులను కొందరు అత్యాచారం చేసి, చంపేశారు. ఇందుకు తగిన సాక్ష్యాలు లేవని, మహిళలు చెడు తిరుగుళ్ల వల్లే ఇలా జరిగిందని పోలీసులు, కోర్టులు కేసును పక్కన పెట్టాయి. ఆ సమయంలో శ్రీహరి ఒక కరపత్రంలో నిందితుల దుర్మార్గాన్ని బయటపెట్టారు. ఆయన లేవదీసిన అంశంతో మళ్లీ కోర్టు కేసును తీసుకొని వారికి మూడేళ్ల జైలు శిక్ష పేడేలా చేసింది. నెల్లూరు జిల్లా ఉద్యమం నుంచి విజయవాడకు అక్కడ నుండి హైదరాబాద్‌కు వెళ్లారు. అక్కడ ఉంటూ ఆల్విన్ కార్మికులు ఉద్యమం, విద్యుత్ ఉద్యమం సమయంలో ఆయన తనదైన ముద్ర వేశారు. 2012 ఫిబ్రవరి 14న కన్నుమూశారు. చివరి వరకు తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, తన కుటుంబాన్ని ఆ మార్గంలో నడిపిన శ్రీహరి నేటి తరం కమ్యూనిస్టులకు ఆదర్శం.



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఎడిఎ అనసూయ

ల్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు

ఇంట్రీ గేటెడ్ ప్రయోగశాల కేంద్రాన్ని కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి. అనసూయ బుధవారం పరిశీలించారు. మినుము విత్తనాల మొలకశాతం, ఎరువుల టెస్టింగ్, రెజిస్టర్స్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ఎఒ వి. గీతా ప్రకాష్, ఎ ఈ హర్ష ల్యాబ్ లో చేస్తున్న వివిధ పరీక్షలను గురించి వివరించారు. అనసూయ మాట్లాడుతూ మొలకశాతం పరీక్షించుకొని విత్తనాలు విత్తు కోవటం వల్ల నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవచ్చుని పేర్కొన్నారు.పెట్టుబడి ఖర్చు తగ్గించు కోవచ్చని, ఎరువులు ల్యాబ్ లో పరీక్ష చేయించుకొని వినియోగించుకోవటం వల్ల నకిలీలకు చెక్ పడుతుందని చెప్పారు. రైతులకి ఉచితం గానే పరీక్షలు చేస్తామని, రైతులంతా ల్యాబ్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ఏడాది లక్ష్యం 600 కాగా ఇప్పటివరకు 533సాంపిల్స్ వచ్చాయన్నారు.

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

మొదటి పేజీ తరువాయి

సరిగా లేదన్నారు. అంబేద్కర్‌ని అవమానించి మాట్లాడడాన్ని ఖండించారు. బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీత్యాగాలను ఓర్చుకోలేక కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే కార్యక్రమం పెట్టుకొని పిచ్చి ప్రేలాపనలు చేస్తుందని విమర్శించారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు యేటూరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ హోం శాఖా మంత్రి అమిత్ షా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ని స్మరించుకుంటే తప్పు దేవుణ్ణి ప్రార్థిస్తే పుణ్యాం వస్తుందని మాట్లాడటం దేశ ప్రజలను అవమా నపరచడమేనన్నారు. స్వాతంత్ర ఉద్యమం కాలంలో బిజెపికి సంబంధించిన నాయకులు ఏ రోజు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న దాఖలాలు లేవన్నారు. నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేయటం జరిగింది .సురేష్ బాబు, తిరుపతయ్య, బాల సుధాకర్, ఫయాజ్, పొదలకూరు కళ్యాణ్, సోము అనిల్ కుమార్ రెడ్డి, గౌస్ బాషా , మోహన రెడ్డి, హుస్సేన్ భాష , అల్లాద్దీన్ , మల్లికార్జున్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పర్యవేక్షణ



సిబ్బందితో చర్చిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న శరణార్థుల శిబిరంలో ఉన్న నిరాశ్రయులకు అన్న క్యాంటీన్ల నుంచి ఆహారాన్ని, అందించాలని, భవనం యొక్క మరమ్మత్తు లను వెంటనే చేయించాలని కమిషనర్ సూర్య తేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ బుధవారం స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలోని శరణార్థుల శిబిరాన్ని సందర్శించారు.కమిషనర్ మాట్లాడుతూ శిబిరంలో ఉన్న వారందరికీ సబ్బు, నూనె, ఇతర క్రాస్మోటిక్స్, దుప్పట్లు, నూతన వస్త్రాలు అందించాలని సూచించారు. జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం ఏ.ఆర్.డి.పి.డి. నిర్వహణలోని నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రము, నెల్లూరు నగరపాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిరోజు 50 మంది నిరాశ్రయులకు అన్న క్యాంటీన్ల ద్వారా ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక అన్న క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు వివిధ సూచనలు జారీ చేశారు. అనంతరం సమీపంలోని వీధి శునకాల జనన నియంత్రణ కేంద్రాన్ని కమిషనర్ సందర్శించి వెటర్నరీ వైద్యునితో మాట్లాడారు. శస్త్ర చికిత్సలకు సంబంధించిన వివరాల నమోదు రిజిస్టర్ లను కమిషనర్ పరిశీలించి తగిన సూచనలు జారీ చేశారు. స్థానిక బాలాజీ నగర్ బాజీ తోట ప్రాంతంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నేర్చుకుంటున్న కర్రసాము ప్రదర్శనను కమిషనర్ వీక్షించి విద్యార్థులను అభినందించారు. 15వ డివిజన్లోని 1,2,3 సచివాలయాలను కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని వివిధ రికార్డులను తనిఖీ చేసి కార్యదర్శులకు వివిధ సూచనలు జారీ చేశారు. సచివాలయ పరిధిలో ఆస్తి పన్ను, తాగునీటి కుళాయి పన్ను, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లను వేగవంతం చేసి 100శాతం లక్ష్యాలను పూర్తి చేయాలని కమిషనర్ వార్డు కార్యదర్శులను ఆదేశించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఈ.ఈ. రహంతు జాని, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా,ఇంజనీరింగ్,పబ్లిక్ హెల్త్,ప్లానింగ్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,వార్డు సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణలో ప్రభుత్వం విఫలం : వైసిపి

ప్రజాశక్తి-నెల్లూరు



మీడియాతో మాట్లాడుతున్న మల్లి నిర్మల

నగరంలో దోమల నివారణంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, పురపాలక శాఖా మంత్రి నారాయణ మొద్దు నిద్రలో ఉన్నారని వైసిపి మహిళా నేత మల్లి నిర్మల ఎద్దేవా చేశారు. బుధవారం ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడారు. పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ఆరోగ్య కార్యక్రమాలు విస్మరించారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై స్పందించని పక్షంలో ప్రజల పక్షాన వైసిపి నిలిచి అధికార పార్టీని నిలదీస్తుందన్నారు. ప్రజలు జ్వరాలతో వైద్యశాలకి వెళితే పరీక్షల పేరుతో దోచుకుంటున్నారన్నారు. పేద ప్రజలు అవి చేయించుకోవడానికి ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతు ఉన్నారని ఆమె అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి, అధికారులు, మొద్దు నిద్ర విడనాడి ప్రజల యొక్క క్షేమం కోరి నగరంలో దోమలకి సంబంధించిన ఆరోగ్య చర్యలను చేపట్టాలని కోరారు.



ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

నేడు మంత్రి 'డోలా' రాక

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నేడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. బుదవారం ఆయన ఇక్కడ మాట్లాడారు. మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిచడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గతంలో మహిళలకు నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ 3వ బ్యాచ్ కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొంటారన్నారు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై జయప్రదం చేయాలన్నారు.

రిపబ్లిక్ డే పరేడ్‌కు 'ప్రకాశం' విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు

విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనున్న లోకల్ రిపబ్లిక్ డే క్యాంపు(పరేడ్) సెలెక్షన్ లో భాగంగా గుంటూరు గ్రూప్ పరిధిలో నిర్వహించిన సెలక్షన్లో ఆంధ్ర లో ఉన్నటువంటి ఎన్.సి.సి గ్రూప్స్ పాల్గొన్నాయి. మొత్తం 70 మంది ఎన్.సి.సి క్యాడెట్లు ఎంపిక అయ్యారు. అందులో మన గుంటూరు గ్రూపు అండర్ లో ఉన్నటువంటి 34 ఆంధ్ర బెటాలియన్ పరిధిలో ఉన్న 185 ఏ కాయ్ కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి ఇద్దరూ ఎన్.సి.సి విద్యార్థినిలు సి.హెచ్.వెంకట శ్రావణి, పొల్లూరి గాయత్రిలు సీనియర్ వింగ్ క్యాడెట్లు ఎంపికఅయ్యారు. వీరు గుంటూరు గ్రూపు నిర్వహించిన స్క్వాడ్రిల్, వెపన్ డ్రిల్ లో ఎంపిక అయ్యారు.ఎంపికైన ఎన్.సి.సి విద్యార్థినిలు ఈనెల 27 వరకు విజయవాడలో జరగబోవు గణతంత్ర దినోత్సవం క్యాంపులో పాల్గొంటారు. గణతంత్ర దినోత్సవం రోజున 26 జనవరి న సిఎం ముందు జరగబోయే పరేడ్‌లో పాల్గొంటారు. ఈ క్యాంపునకు ప్రతి సంవత్సరం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.సి.సి విద్యార్థి, విద్యార్థినిలు లు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు.ఇలాంటి క్యాంపులకు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ సహకారం ఎంతగానో ఉందని, ఎన్.సి.సి విద్యార్థులు ప్రతి సంవత్సరం సెలెక్ట్ కావడంతో ఎంతో ఆనందకరంగా ఉందని ఎన్.సి.సి నిర్వాహకులు, అకడమిక్ ఇన్ ఛార్జి ఎస్.ఎన్. మీరావలి,అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్, ఇంటర్నేషనల్ మౌంట్ నీర్ లెఫ్టినెంట్ షేక్.హిమామ్ షా సహాయక ఎన్.సి.సి ఇన్‌చార్జి సంతోష్ పేర్కొన్నారు.



సిహెచ్ వెంకట శ్రావణి



పొల్లూరి గాయిత్రి



పశువులకు వైద్యసేవలు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని జిల్లలమూడి, శ్రీరంగరాజపురం గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు మంగళవారం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో దూడలు, గేదలకు డివర్మింగ్ మందులు, గర్భకోస వ్యాధులు ఉన్న పశువులను, యదకురాని పశువులను పరీక్షించి వాటికి మందులు కత్రిమ గర్భధారణ ఇంజెక్షన్స్, చూడి పరీక్షలు సాధారణ వ్యాధులకు మందులు, ఖనిజ లవణాల మిశ్రమమును పశు పోషకులకు ఉచితంగా ఇచ్చారు. మండల పశు వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్ పశు వైద్య సిబ్బంది ఎస్‌కె .వెంకటేశ్వర్లు, జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు వేణు, షాజహాన్, గ్రామ నాయకులు బోయపాటి.రమేష్, ఎస్‌కె.మస్తాన్ రావేళ్ల వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీను కొత్తా. రాఘవరెడ్డి సర్పంచ్ సిహెచ్ సుజాత ఎంపిటిసి పూనూరు వీరారెడ్డి, పశు పోషకులు పాల్గొన్నారు.

ట్రేడ్ అనుమతులు తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి

సంబంధించిన సమస్యలు సంబంధిత వెహికల్ ఇంచార్జ్ డి.ఈ రఘురాం దష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కషి చేయాలన్నారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా ప్రతిరోజు ఫాగింగ్ చేయాలని, అన్ని ప్రాంతాల్లో స్ప్రేయర్ల ద్వారా పిచికారి చేయడం, డ్రైను కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడం, కాలువల్లో గంబూజియా చేప పిల్లలను వదలడం వంటి చర్యలను వేగవంతం చేయాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఖాళీ స్థలాలలో వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని, హెచ్చరిక బోర్డులను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయ స్థాయిలో పరిష్కారం కానీ స్థానిక సమస్యలను ఉన్నతాధికారుల దష్టికి తీసుకువచ్చి తగిన పరిష్కారం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్,శానిటేషన్ విభాగం సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్షపునీరు పోయేందుకు జాడ చూపరూ..

- ముందస్తు చర్యల్లేక జలదిగ్బంధం

- చినుకు పడితే విద్యార్థులకు అవస్థలే..

- చర్యలు చేపట్టాలని స్థానికుల ఆవేదన




చిన్నపాటి వర్షానికే రోడ్డంతా వర్షపు నీటితో నిండి ఉన్న దృశ్యం - గుంతలుగా ఏర్పడిన రోడ్డు (ఫైల్స్)

ప్రజాశక్తి-ఉదయగిరి

వరద నీటిపై సంబంధిత అధికారులకు పాలకులకు సరైన మార్గదర్శకాలు ముందస్తు చర్యల్లేక సైడు కాలవలు నిర్మించక పోవడంతో కొద్దిపాటి వర్షానికే ఉదయగిరి మండలంలోని పలు గ్రామాలు చినుకు పడితే చిత్తడిగా మారుతూ దర్శనమిస్తున్నాయి. దానితోపాటు అధికారులు నాయకుల తప్పిదాలతో గ్రామాలలో పట్టణంలో సిమెంట్ రోడ్లు ఆర్భాటంగా వేశారు తప్ప సైడ్ కాలువ నిర్మించకపోవడంతో మరింతగా నీటి నిల్వలతో తప్పని తిప్పలతో ఎదుర్కొంటున్న సమస్యలతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు మండల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సైడ్ కాలువలు లేక అవస్థలు..

మండలంలోని కొన్ని గ్రామాలలో ఇళ్ళ మధ్య సిమెంట్ రోడ్లు వేశారు తప్ప సైడ్ కాలవలు నిర్మించకపోవడంతో ఎక్కడికక్కడే నీరు చెరువులను తలపిస్తున్నాయి. పట్టణంలో ప్రధాన రహదారులు సీతారాంపురం రోడ్డు వైపు శివాలయం ఆర్‌టిసి డిపో వరకు సైడ్ కాలువ లేకపోవడంతో భక్తులు రోగులు గుడికి ప్రభుత్వ కార్యాలయాలకు ఆ మురుతు నీరు తొక్కుతూ పోవడానికి అసౌకర్యానికి గురవుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గండిపాలెం రోడ్డు వైపు ఉన్న ఎంపిడిఒ కార్యాలయం వ్యవసాయ విద్యా వనరుల కేంద్రం పంచాయతీరాజ్ మహాత్మా గాంధీ ఉపాధి హామీ, మహిళల పొదుపు కార్యాలయం హౌసింగ్ ఇరిగేషన్ దళితవాడ పాఠశాల, సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తదితర కార్యాలయాలు ఉండడంతో ఆ వైపు రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాలవలు లేకపోవడంతో రోడ్లపై నిలిచిన వర్షపు నీటితో అనేక అవస్థలు ఎదుర్కొనే దుస్థితి ఎదురవుతుందని ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారు పట్టణంలోని బాలాజీ నగర్‌లోని హాస్పిటల్‌కు పోవాలంటే నరక ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షానికే గ్రామంలోని మురుగు నీరు వరదల ప్రవహించి పట్టణంలోని పలు వీధుల్లోని ఇళ్ళల్లోకి ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతాయి. మార్గాలు సైతం జలదిగ్బంధంతో వృద్ధులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసిన దుస్థితి నెలకొందని పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్దవి విరుస్తున్నారు.

పట్టణంలో మరింత దురదృష్టకరమైన దుస్థితి నెలకొంది. కాలంచెల్లిన సిమెంట్ రోడ్లతో సైడ్ కాలవలు లేక పేరుకుపోయిన చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లతో కురిసిన వర్షం నీరు చేరి దుర్గంధ వాసనతో ఇళ్లల్లోకి ప్రవహించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వీధుల్లో సైడ్ కాలవలు నిర్మించిన అధికారుల నిర్లక్ష్యంతో స్పీడ్ బ్రేకర్లు ఇంటి కొళాయిలు పేరుతో సిసి రోడ్లను ధ్వంసం చేసిన వైనం దర్శనమిస్తున్నాయి. యూనియన్ రోడ్డు గొల్లపాలెం పోస్ట్ ఆఫీస్ లైన్ దేవలాలగడ్డ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వెళ్లే మార్గం మరికొన్ని ప్రాంతాలలో ఇంటి కొళాయి పైప్ కనెక్షన్ సైడ్ కాలువలలో రోడ్లపై వేయడంతో మరింతగా చెత్త చేరి మురుగు నీరు రోడ్లపై దర్శనమివ్వడంపై స్థానికులకు అసౌకర్యానికి గురవుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్ల సమస్యలను పరిష్కరించాలి

ఫర్దిన్, సిపిఎం మాజీ మండల కార్యదర్శి

మండలంలోని పలు గ్రామాలలో పట్టణంలో ప్రధానమైన సమస్యగా సైడ్ కాలవలు రోడ్ల మరమ్మతులు ఉన్నాయన్నారు. ఇటీవల శాసనసభ్యులు మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లు లక్షల్లో నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ఉదయగిరి పట్టణంపై దృష్టి సారించి దశాబ్దాల కాలం నుండి పరిష్కారం కానీ పట్టణ డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి పెట్టి పలు వీధుల్లో సైడ్ కాలవల నిర్మాణం కాలం చెల్లిన ప్రమాదాలు గురవుతున్న రోడ్ల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

చిన్నపాటి వర్షానికే అవస్థలు

బెజవాడ.బాలగురవయ్య, స్థానికులు

చిన్నపాటి వర్షం వస్తే ఎక్కడ నీరు అక్కడ నిలవడంతో దోమలకు నిలయంగా వీధులు మారుతున్నాయని దాంతో అనేక అనారోగ్యాలకు గురవుతున్నామన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలోని పలు వీధుల్లో సైడ్ కాలువలు నిర్మించి పెద్దలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించి సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించాలని కోరారు.



ఘటనా స్థలంలో పరిశీలిస్తున్న పోలీసులు

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-కొడవలూరు

కొడవలూరు మండలం మిక్కిలింపేట దారిలో బుధవారం తెల్లవారుజామున బుచ్చిరెడ్డిపాలెం మండలం చెల్లాయిపాలెంకు చెందిన దేవుళ్ళ రమేష్ (51) దారుణ హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. రమేష్ తన దినచర్యలో భాగంగా బుధవారం వ్యాపార నిమిత్తం ఆటోలో మిక్కిలంపేట గ్రామానికి బయల్దేరాడు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు రెండు కారుని వేసుకొని ఎనిమిది మంది వచ్చి అతనిని మిక్కిలింపేట మార్గం మధ్యలో హత్య చేశారు. ఈ హత్యకు కుటుంబ కలహాలే కారణంగా చెప్పకొచ్చారు. అతనికి ఇద్దరు భార్యలు పిల్లలు ఉన్నారు. ఈ ఇద్దరు భార్యలకు సంబంధించి పిల్లల మధ్య గొడవలు ఉండటంతో ఈ హత్య జరిగి ఉంటుదని అనుమానిస్తున్నామన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న నెల్లూరు డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు, సిఐ సురేంద్రబాబు విచారించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులు ఎవరో అనేది త్వరలో కనిపెడతామని వారు తెలియజేశారు.



ఆదరణ కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-బిట్రగుంట

భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో అనాథలకు బోగిరి మణెమ్మ వర్థంతి సందర్భంగా బుధవారం అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మణెమ్మ కుమారుడు టిడిపి నాయకులు బోగిరి ప్రభాకర్ మాట్లాడుతూ తన తల్లి పేరుమీద ప్రతి సంవత్సరం ఆదరణ కేంద్రానికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదరణ కేంద్రంలోని అనాథలకు ప్రతి ఒక్కరూ గుర్తించి మంచి మనసుతో తోచిన సాయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో బోగిరి యోహెూను, ఆదరణ కేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, మాజీ సర్పంచ్ కట్టిపల్లి భవాని, బోగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఆధార్ స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-వింజమూరు

మండలంలోని ఊటుకూరు గ్రామ సచివాలయంలో బుధవారం నందిగుంట, ఊటుకూరు పంచాయతీ ప్రజలకు ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. చిన్నపిల్లలకు కొత్త ఆధార్ తీయడం, 5సంవత్సరాల పిల్లలకు ఆధార్ అప్డేట్ చేశారు. ముఖ్యంగా అంగన్‌వాడీ పిల్లలకు సంబంధించిన ప్రక్రియను అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత ఆధ్వర్యంలో పిల్లలకు వేలిముద్రలు తీయడం, అప్డేట్ చేపించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి కలెక్టర్ అదేశానుసరం ఆధార్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఆధార్‌లోని పేర్లు మార్పు, పుట్టినతేదీ సవరణలు, అడ్రస్ మార్పులు కోసం కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంగమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, సుభరత్తమ్మ, చెన్నమ్మ, తిరపతమ్మ, రాధా, సచివాలయం సిబ్బంది, తదితరులున్నారు.

నేడు మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గురువారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ జయంతి వేడుకలు ఘనంగా టిడిపి ఆధ్వర్యంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు జరుగుతాయని మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల్ బాబు యాదవ్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరం జరుగునని ఎన్.డి.ఎ. కూటమి నాయకులు, శ్రేణులు, అభిమానులు, మహిళ నాయకులు, ఐ.టి.డి.పి నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆస్తిపత్రాల్లో అవకతవకల్లేవ్..

- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు

ప్రజాశక్తి-కొడవలూరు

తన ఆస్తులకు సంబంధించి పక్కాగా పత్రాలు ఉన్నాయని, తాను ఏ తప్పు చేయలేదని, ఎటువంటి బెదిరింపులకు తాను లొంగనని డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. ఆయన బుధవారం నార్త్‌రాజుపాలెంలోని విసిఆర్ గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. టిడిపి నాయకులు వారి పొలం మార్కెట్ విలువ రూ.96లక్షలు ఉంటే దానిని రూ.9లక్షలు చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతూ ఉన్నారన్నారు. ఇంటి నుండి శ్మశానానికి వెళ్లే డొంకను ఆక్రమించి లేఅవుట్లు వేసుకుని అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామికి సంబంధించిన భూమిని కుటుంబ సభ్యులు పేరుతో పాసుబుక్కులు చేసుకుని తప్పిదం అయిందని ఎండోమెంట్ వారికి చెప్పుకున్నారన్నారు. కట్టడానికి కట్నాలు తీసుకుంటున్నారన్నారు. తాను ఈ విషయాలపై మాట్లాడితే దానికి సమాధానం చెప్పకుండా ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. రాజుపాలెంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్లు ఉన్నారని, వారిలో ఒకరు సాఫ్ట్‌వేర్.. ఇంకొకరు హార్డ్‌వేర్.. అని తెలిపారు. సాఫ్ట్‌వేర్ బ్రాందీ షాపులు రిక్షాలు వద్ద వసూలు చేసుకుంటారని, హార్డ్‌వేర్ పోరంబోకు భూములు అసైన్డ్‌మెంట్ భూములు పేరులతో పిటిషన్లు పెడుతూ వసూలు చేసుకుంటుంటారని తెలిపారు. వారు చేస్తున్న పనులు మంచి అయితే ఎంఎల్ఎకు మంచిపేరు వస్తుందని, చెడ్డవి అయితే చెడ్డపేరు వస్తుందన్నారు. తాము వీటిని ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. 24వ తేదీన కొడవలూరు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శేషగిరి రావు, ఎంపిపి గాలి జ్యోతి, నార్త్ రాజుపాలెం సర్పంచి బొచ్చు సుప్రియ, వైసిపి నాయకులు కొండా శ్రీనివాసులురెడ్డి, కొట్టు మల్లికార్జున, మాణిక్యరావు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీరి చలపతి రావు

స్వచ్ఛ గ్రామాలకు సహకారం అవసరం

ప్రజాశక్తి-కోవూరు



గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకారం అందించాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర జిల్లా నోడల్ అధికారి డిఎల్‌పిఒ డాక్టర్ పి.రమణయ్య అన్నారు. కోవూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్తకుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రధానంగా చెత్త నుండి సంపద కేంద్రాలు ఉన్న పంచాయతీలు ఈ కేంద్రం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన లోకాయుక్తకు సంబంధించిన కేసు వివరాలను పరిశీలించారు. ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అల్లూరు

మండల పరిధిలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో 27వ మహాసభలో జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గోపసాని రమేష్ బుధవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో 27 రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, మూడో తేదీ జరిగే ర్యాలీ బహిరంగ సభలో అల్లూరు మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు బహిరంగ సభలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, నేతగాని రమణయ్య, తలారి లక్ష్మయ్య, చింతల వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-దగదర్తి



రాష్ట్రం లోని నిరుపేదలు అందరూ విశాలవంత మైన గృహాలలో నివసించాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని గృహ నిర్మాణ శాఖ దగదర్తి ఎఇ వివి హేమంత్ కుమార్ అన్నారు. బుధ వారం స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పిఎంఎవై - 2.ఒ పథకం కింద ఇల్లు లేని నిరుపేదలందరికీ నివాసం కల్పించాలన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పిఎంఎవై - 2.ఒ పథకంలో భాగంగా ఎస్‌టి గిరిజన లబ్ధిదారులందరికీ నివాసం కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకానికి రూపకల్పన చేశాయన్నారు. స్థలం ఉన్న లబ్ధిదారులకు గృహ నిర్మాణం, స్థలం లేని వారికి నివేశన స్థలం మంజూరు కోసం వారితో నూరుశాతం ఆన్‌లైన్ చేయించేలా ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.ఒ పథకం కింద ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు 29వ తేదీలోగా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గత రెండు నెలలుగా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు 29వ తేదీతో గడువు ముగుస్తున్నందుని, ఇప్పటికీ ఇంకా దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు వెంటనే పిఎంఎవై - 2.ఒ పథకం కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం ఎంత మంజూరు చేస్తుందన్న దానిపై ఇంకా ఉత్తర్వులు రాలేదని, త్వరలోనే దానికి సంబంధించిన విధివిధానాలు వెలువడతాయన్నారు. ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కల సాకారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే గృహ నిర్మాణ శాఖ పథకాలను నిరుపేద లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని దగదర్తి, బోగోలు గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి ఎఇ హేమంత్‌కుమార్ స్పష్టం చేశారు.

'ఉపాధి' పనులు కల్పించాలని ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి



ఉపాధి పనులు కల్పించాలని ఆందోళన చేపడుతున్న గ్రామస్తులు

మండల పరిధిలోని కృష్ణారెడ్డి పల్లెలో ఉపాధి పనులు కల్పించాలని గ్రామ మహిళలు, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో ఆలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం కృష్ణారెడ్డి పల్లెలో రామాలయం ఎదుట ఇంతవరకు వివక్షతకు గురై ఉపాధి పనులకు దూరమయ్యామని ఇకనైనా దేవుడా నీవైనా మాకు పనులను కల్పించాలని రామాలయం ఎదుట మహిళలు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి పనులు కల్పించలేదన్నారు. మండలంలో అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులు కల్పించారని ఒక్క కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో కల్పించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలో ఒక్క కృష్ణారెడ్డిపల్లి గ్రామం మాత్రమే పనులకు కల్పించడంలో వివక్షతకు గురికావడంపై సంబంధిత అధికారులు మౌనం వహించడం ఎంతవరకు సబబు అని ఆయన మండి పడ్డారు. ఇప్పటికే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లామని నేటికీ ఫలితం లేదన్నారు. ఇంత జరుగుతున్న జిల్లా ఉన్నత అధికారులు మండలస్థాయి అధికారులు పట్టించుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు కృష్ణారెడ్డిపల్లిపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు కల్పించాలన్నారు. తక్షణమే ఎంపిడిఒ గ్రామాన్ని సందర్శించి ఉపాధి పనులు కల్పించకపోతే ఎంపిడిఒ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, గ్రామ రైతులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ సర్పంచ్‌గా 'పుట్టం'

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలం లోని చాబోలు గ్రామ సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి జాతీయ ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా ఎంపిక య్యారు. రాష్ట్రం నుంచి పలు విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచగా అవార్డుకు ఎంపికయ్యారు. పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సత్వరమే పూర్తి చేశారు. చాబోలు గ్రామ పంచాయతీని మండలంలో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దారు. ఎంతో ప్రతిష్టాత్మక మైన ఈ పురస్కారం చాబోలు గ్రామ సర్పంచ్‌కు రావడం గర్వపడుతున్నామని రాబోయే రోజుల్లో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని, టిడిపి యువ నాయకులు గంగినేని శ్రీనివాసులు నాయుడు అభినందనలు తెలియజేశారు.



అభివృద్ధిపై గ్రామసభ

ప్రజాశక్తి-కోవూరు

పడుగుపాడు పంచాయతీలో బుధవారం గ్రామాభివృద్ధి ప్రణాళికకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీ పరిధిలో ఏయే పనులు చేపట్టాలో గుర్తించి దానికి సంబంధించి గ్రామసభలో ఆమోదం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ గ్రామాభివృద్ధి ప్రణాళికలను ఆన్‌లైన్ యాప్లో నమోదు చేసేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, జెడ్‌పిటిసి శ్రీలత, గ్రామసభ ట్రైనర్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వేగూరు హజరత్‌బాబు, తదితరులున్నారు.

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-కావలి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా నిబంధనలు పాటించి, ప్రాణాలు కాపాడుకోవాలని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం కావలి రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి విద్యార్థులతో కలిసి ఐ లవ్ కావలి ఐకాన్ సెంటర్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండాకు కరచాలని చేసి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మీ తల్లిదండ్రులు ద్విచక్ర వాహనం, కారులో ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్, సీట్‌బెల్ట్ పెట్టుకునేలా చూడాలన్నారు. 'భవిష్యత్తు మీది, దేశం మీది, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మీదేనని' విద్యార్థులకు తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ కూడా కచ్చితంగా పాటించినప్పుడే ప్రాణాలు పోకుండా ఉంటా యని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదం జరిగితే మీరే కాకుండా, ఎదుటివారి ప్రాణాలు కూడా తీసిన వారవతారన్నారు. అంతే కాకుండా కుటుంబాలు రోడ్డున పడి, కుటుంబ సభ్యులు అనాథలుగా మిగులుతారని తెలియజేశారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వంశీకృష్ణ, ఆర్‌టిఒ సుధాకర్‌రెడ్డి, రూరల్ సిఐ రాజేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుందరరావు, రెండో పట్టణ సిఐ గిరిబాబు, ఒకటో పట్టణ ఎస్ఐ సుమన్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు తిరువీధి ప్రసాద్, జనిగర్ల మనోహర్, విష్ణు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి

ఎంతో శ్రమకోర్చి రూపొందించిన విజయ దీపికలు విద్యార్థులకు వరమని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని జెడ్‌పి బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ నిర్వహించిన స్టడీ మెటీరియల్ విజయ దీపిక అందజేసే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులతో రూపొందించిన విజయ్ దీపిక స్టడీ మెటీరియల్ మార్చి-2025 జరగబోవు పదవ తరగతి పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విజయదీపికను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండాల బుజ్జిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

మృతుల కుటుంబాలకు ఎంఎల్ఎ ఆర్థికసాయం

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని తడికలూరు గిరిజన కాలనీకి చెందిన మాణికుల సీనయ్య, పొట్లూరు పోలయ్య విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ దగ్గుపాటి వెంకటకృష్ణారెడ్డి బుధవారం కుటుంబాలను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి రూ.50వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదుటివారిని రక్షించబోయి తన ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి చెందిన కుటుంబాలకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఆయనవెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమిటీ రవికుమార్ చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు హనుమంతరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి



అభివృద్ధి పనులపై చర్చిస్తున్న టిడిపి నాయకులు

సీతారామపురం ఎస్‌సి కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, జరగాల్సిన పనులకు ఎస్టిమేషన్లపై టిడిపి నేతలు చర్చలు చేశారు. ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాలమేరకు బుధవారం సీతారామాపురం సర్పంచ్ కొడవకంటి భాగ్యమ్మ నివాసంలో నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు బిషప్ డాక్టర్. ఓబులపురం దేవ ప్రసన్న పలువురు మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కట్టుబడి ఉన్నారని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అందుకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అభివృద్ధి పనులు చేయడమే తన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. చేపట్టే పనులలో ఎక్కడ అవినీతికి తావు లేకుండా నాణ్యమైన పనిలో నిర్వహించాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఉదయగిరి ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, టిడిపి నాయకులు జాషువా, ఇజ్రాయెల్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యసలహా శిబిరం

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని శ్రీరామాపురం మేజర్ గ్రామపంచాయతీలో గురువారం ఉచిత వైద్య సలహా శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రిన్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇండ్ల కృష్ణయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ ఉచిత వైద్య సలహా శిబిరం స్థానిక సాయిబాబా మందిరం ప్రాంగణంలో నిర్వహిస్తున్నామన్నారు. పంచాయతీలోని గ్రామ ప్రజలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పలుచోట్ల ప్రజానాట్యమండలి ప్రచారజాతా



మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు

ఫిబ్రవరి 1, 2, 3, తేదీలలో నెల్లూరులో జరిగే 27వ సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజానాట్య మండలి కళాకారులు ప్రచారజాతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ ప్రచారజాతా మర్రిపాడుకు చేరుకుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ ప్రజల కోసం ఏ విధంగా పోరాటం చేసిందో.. అదేవిధంగా భవిష్యత్తులో ఏ రకంగా పోరాటాలు చేయాలో చర్చించి ముందుకు పోవడానికే ఈ రాష్ట్ర మహాసభలు దోహదపడతాయన్నారు. ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యధికంగా భాగస్వామ్యుల చెప్పుచేతుల్లో ఉందన్నారు. ప్రజల అవసరాలను తీర్చలేనందు వల్ల వారు సోషలిస్టు వైపు చూస్తున్నారన్నది అందరూ గమనించాలన్నారు. కొద్దిరోజుల క్రితమే మెక్సికో, శ్రీలంక, నేపాల్‌లో కమ్యూనిస్టు, సోషలిస్ట్ పార్టీలు అధికారంలోకి వచ్చాయని గుర్తు చేశారు. అంతకుముందు చైనా, క్యూబా, వియత్నాం కమ్యూనిస్టులు అధికారం చేపట్టి ప్రజలు అవసరాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. నేడు భారత పాలకులు కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పని చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం మూడు పీల పద్ధతిలో అనగా ప్రభుత్వం, ప్రవేటు, పారదర్శక పాలన సాగించారని విమర్శించారు. ఈ మూడు పద్ధతుల వల్ల ప్రభుత్వ సంస్థలను కొల్లగొట్టి ప్రయివేటీకరణ సంస్థలను తీసుకురావడం చూస్తున్నామన్నారు. దేశంలో పాలకులు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు, ప్రజలు, ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టి అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టారని, ప్రజల ఆస్తులను కూడా వారి చేతుల్లో పెట్టి పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల అవసరాలను తీర్చాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అనేక సంవత్సరాలుగా సోమశిల హైలెవెల్ కెనాల్ కోసం పోరాటం చేస్తున్నామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం కెనాల్ పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. సిపిఎం ప్రజల పక్షాన నిలబడి అనేక సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు. విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే నినాదంతో అనేక పోరాటాలు చేసి అనేకమంది ఆత్మబలిదానం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేట్ వ్యక్తులకు అతి తక్కువ ధరలకు విక్రయించాలని చూస్తోందని దుయ్యబట్టారు. ఉక్కు ఫ్యాక్టరీ కోసం గత 1400 రోజులుగా సిపిఎం, సిఐటియు నాయకత్వంలో పెద్దఎత్తున పోరాటం చేస్తోందన్నారు. ప్రభుత్వం దిగొచ్చి ఇటీవల ఫ్యాక్టరీ కోసం రూ.11వేల కోట్లు ఆర్థికసాయం చేసిందని, ప్రయివేటు పార్టీలకు గనులిస్తున్నారని, ప్రభుత్వ ఫ్యాక్టరీగా గుర్తించి గనులివ్వాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, ఐద్వా మహిళ నాయకురాలు ప్రమీల, కళాకారులు పాల్గొన్నారు.



అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజాన్యాట మండలి కళాకారులు నిర్వహిస్తున్న కళాజాతా బుధవారం అనంతసాగరం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ వద్ద సిపిఎం జెండాను మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్, డాక్టర్ సుబ్బారాయుడు మహాసభలను ఉద్దేశించి ప్రసంగించారు. పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య హయంలో 47 సంవత్సరాల క్రితం నెల్లూరులో రాష్ట్ర మహాసభలు జరిగాయని, ఇప్పుడు మళ్లీ ఆ అవకాశం వచ్చిందన్నారు. ఫిబ్రవరి 1,2,3 తేదీలో నెల్లూరు నగరంలో జరుగుతున్న ఈ మహాసభలలో రాష్ట్రం నలుమూలల నుండి వందలాది మంది ప్రతినిధులు పాల్గొని గత మూడు సంవత్సర కాలంలో పార్టీ చేసిన ఉద్యమాలు, పోరాటాలను సమీక్ష చేసుకొని, రాబోవు మూడు సంవత్సరాల కాలంలో చేయబోయే ఉద్యమాలు, పోరాటాలను దిశ నిర్ధేశాలను నిర్ణయిస్తారన్నారు. కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు హరించివేస్తున్న, ఫెడరల్ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీస్తున్న అధికారంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీలు ప్రతిపక్షంలో ఉన్న వైసిపి గానీ నోరువిప్పడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక రాజకీయ విధానం కోసం సిపిఎం పని చేస్తుందన్నారు. కష్ట జీవులు, కార్మికులు, రైతులు, ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నది సిపిఎం పార్టీ ఒక్కటే అని అన్నారు. ప్రజలు సిపిఎం విధానాలను బలపరచాలన్నారు. ఫిబ్రవరి 3వ తేదీ జరిగే ప్రజాప్రదర్శన, బహిరంగ సభలలో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, జక్రయ్య, మీరా మొహిద్దిన్, ఫక్రుస, గౌస్‌బాషా, ప్రజానాట్య మండలి కళాకారులు, సిపిఎం ఉద్యమ, పోరాట పాటలు పాడారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జాతా కార్యక్రమం బుధవారం దుత్తలూరు బస్టాండ్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. కావలి నుండి ప్రారంభమైన ఈ జాతాప్రచార కార్యక్రమంలో వింజమూరు నుండి దుత్తలూరు, ఉదయగిరి చేరుకుని తిరిగి నెల్లూరు వెళ్లే సమయంలో నందిపాడు బస్టాండ్ కూడలి ఏర్పాటు చేసిన ర్యాలీలో దుత్తలూరు ప్రాంతీయ కమిటీ



దుత్తలూరులో..

కార్యదర్శి గుజ్జులా మల్లికార్జున, నేలటూరి సింహాద్రి గంగన్న, అన్నయ్య, సిపిఎం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజానాట్యమండలి నిర్వహించే ప్రచార జాతా బుధవారం ఆత్మకూరు పట్టణానికి చేరుకుంది. ఈ జాతాకు సిపిఎం పట్టణ కార్యదర్శి, డేవిడ్ రాజు, గంటా లక్ష్మీపతి స్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడారు. ఈ ప్రచార జాతా సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ 22వ తేదీ బుధవారం ఆత్మకూరు పట్టణంలో పలు ప్రాంతాలలో పర్యటించి ప్రచారం చేసినట్లు తెలిపారు. అనంతరం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు, గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ అక్షరాస్యత, సారా వ్యతిరేక ఉద్యమం, వ్యవసాయ కార్మిక, రైతాంగ పోరాటాల పురిటిగడ్డపై సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య, డాక్టర్ రామచంద్ర రెడ్డి, జక్కా వెంకయ్య, డాక్టర్ జెట్టి శేషారెడ్డి లాంటి యోధులు, పొణకా కనకమ్మ, రచయిత్రి మొల్ల, మహాకవి తిక్కన, వెన్నెలకంటి రాఘవయ్య, బెజవాడ గోపాల్ రెడ్డి, లాంటి ప్రముఖులు జన్మించిన సింహపురి గడ్డపై మహాసభలు జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. సీతారాం సాగర్, సోమశిల హై లెవెల్ కెనాల్, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్, రాళ్లపాడు ప్రాజెక్టు, గండిపాలెం ప్రాజెక్టు, సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీకరణ పనులను నిధులు వెంటనే కేటాయించి పూర్తిచేయాలని, నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ వెంటనే పూర్తి చేయాలని, ఎపి జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని, కృష్ణపట్నం పోర్టు టెర్మినల్ కంటైనర్ తిరిగి ప్రారంభించాలని, టిడ్కో లబ్ధిదారులకు వెంటనే అందించాలని ట్రూ అప్ ఛార్జీల పేరుతో పెంచిన కరెంటు ఛార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఆపేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు వేణు, గోపి, శంకరయ్య, బాషా, శివయ్య, తదితరులు ఉన్నారు.

స్కూల్ ఆవరణాన్ని బాగుచేయాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి



ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

మండల పరిధిలోని వెంకట్రావు పల్లి ఎంపియుపి పాఠశాలలో ఆవణాన్ని బాగు చేయాలని హెచ్‌ఎం బలరామయ్య తమ సిబ్బందితో కలిసి బుధవారం ఎంపిడిఒ అప్పాజీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాల ఆవరణ ఐదు ఎకరాల విస్తీర్ణం ఉందన్నారు. ఆవరణంలో ఏపుగా చెట్లు, ముళ్ళపొదలతో ఉండడంతో అడవిని తలపిస్తూ ఉందని విష సర్పాలకు అనువైన ప్రాంతంగా ఉండడంతో విద్యార్థులకు ప్రమాదకరంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆవరణ పరిసరాలలో ఏపుగా పెరిగిన మొక్కలను తీసి చదును చేయాలని వినతిలో వారు కోరారు. వెంటనే స్పందించిన ఎంపిడిఒ చెట్లు తొలగించడానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఆయనతోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సంధాని దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి



సంధాని దంపతులకు సన్మానిస్తున్న నాయకులు

ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉదయగిరి దిలావర్ బాయ్ వీధికి చెందిన షేక్.సందానీ, షాహీన్ దంపతులకు దక్కడంపై ఆవాజ్ కమిటీ సభ్యులు వారికి, ఈ అవకాశాన్ని ఢిల్లీ వరకు తీసుకెళ్లిన నిర్వా హకులు జాకీర్‌కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారి స్వగృహం లో దంపతులను శాలవాలు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆవాజ్ కమిటీ సభ్యులు మాట్లా డుతూ వెనుకబడిన మెట్ట ప్రాంతంలో కళావృత్తులను ఎంచుకొని చేస్తున్న వారిపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వాళ్లకి అన్ని విధాలుగా తయారు చేయడానికి మిషన్లు భవనాల ఏర్పాటుకు కృషి చేసి ఇలాంటి వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమం లో అవాజ్ కమిటీ మండల నాయకులు నాయబ్ రసూల్, అబ్దుల్ రజాక్, మాలిక్, బాలకృష్ణ, అరాఫత్, రైతు సంఘం నాయకుడు కాకు వెంకటయ్య పాల్గొన్నారు.



నిరసన చేస్తున్న ఎల్ఐసి సిబ్బంది

ఎల్ఐసిలో నియామకాలు చేపట్టాలి

ప్రజాశక్తి-కావలి

జీవిత బీమా సంస్థలో క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగాల్లో నియామకాలు చేయాలని, ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్‌అసో సియేషన్ (ఎ.ఐ.ఐ.ఇ.ఎ) గుర్తింపును కొనసాగించాలని ఐ.సి.ఇ.యు. సంయుక్త కార్యదర్శి జి.రవికుమార్ డిమాండ్ చేశారు. సదరు సమస్యల పరిష్కారం కోరుతూ, కావలి ఎల్.ఐ.సి. కార్యాలయం ఎదుట బుధవారం భోజన విరామ సమయంలో సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, ఎల్.ఐ.సి. సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి-ఉదయగిరి



117 జిఒ ఉప సంహరణ నేపథ్యంలో ఉదయగిరి మండలం లో వచ్చే విద్యా సంవత్సరం నుండి అదనంగా 5 మోడల్ ప్రైమరీ, 3 హైస్కూల్స్ కు ప్రతిపాదనలు చేపట్టినట్లు ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విద్య వనరుల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మోడల్ ప్రైమరీగా ఉదయగిరిలోని నార్త్ స్కూల్, బీసీ కాలనీ తెలుగు, దళితవాడ పాఠశాల, దాసరపల్లి ఎంపియుపి, కృష్ణంపల్లి మెయిన్, హైస్కూల్‌గా ఉదయగిరి బిసి కాలనీ ఉర్దూ, వెంకట్రావుపల్లి, దాసరపల్లి పాఠశాలలను ప్రతిపాదించామన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి కేత

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం నిర్వహించిన పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చెర్లో ఎడవల్లి గ్రామంలో పశుఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రాంతీయ పశు వైద్యశాల ఎడి డాక్టర్ జయచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకలు, లేగదూడలు, పశువులకు నత్తల నివారణ మందులు గర్భకోశ వ్యాది పశువులకు వివిధ రకాల వ్యాధులకి చికిత్సలు చేశారు. ప్రభుత్వ పథకాలు పశుగ్రాసాల పెంపకం టీకాల కార్యక్రమాల గురించి ఎడి డాక్టర్ వి.జయచంద్ర వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేత విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ చేరెడ్డి ప్రభావతి, విఎల్ఒ నారాయణరెడ్డి, సిహెచ్ రాము, స్థానిక పశుసంవర్ధక సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలావస్థలో గ్రంథాలయం

- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం

జిల్లాలో రాజకీయాలకు పేరు ప్రఖ్యాతలు కలిగిన ఇందుకూరుపేట గ్రంథాలయ భవనం నేడు పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకుంది. నిత్యం ఎంతోమంది యువత, పాఠకులు ఈ గ్రంథాలయానికి వస్తుంటారు. ఎంతోమంది రాజకీయ నేతలు, మేథావులు, రచయితలు, సాహితీ ప్రముఖులు, కవులు, గాయకులు, జర్నలిస్టులకు పేరు గాంచిన ఇందుకూరు పేట ఇటువంటి గ్రామం లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధాన గ్రంథాలయం శిథిలావస్థకు చేరి దాని పెచ్చులూడి గ్రంథాలయానికి ప్రతిరోజూ వచ్చే పాఠకులపై పడుతుంటే కనీసం దాని స్థితిగతులు గమనించని పరిస్థితి దారుణం అనిపిస్తోంది. దాని పక్కనే ఉన్న కార్యాల యానికి పంచాయతీ నిత్యం అధికారులు వస్తున్నా.. తమకెందుకులే అన్నట్లు మిన్నకుండి పోతున్నారే తప్ప కనీస చర్యలు తీసుకోవట్లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



పెచ్చులూడిన గ్రంథాలయం పైకప్పు

గత 30 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రంథాలయం ఈ ప్రాంత పాఠకులను ఎంతో అలరించింది. వివిధ దినపత్రికలు, వార పత్రికలు, మాసపత్రికలు ఇతర ముఖ్యమైన పుస్తక భాండాగారంతో కొంతకాలం వైభవంగా వెలుగొందిన గ్రంథాలయం నేడు పాడుబడి శిథిలావస్థకు చేరింది. దానిపై కొందరు పాఠకులు ప్రజాశక్తితో మాట్లాడుతూ తాము అనేక పర్యాయాలు జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులకు గ్రంథాలయ స్థితిని వివరించామని కానీ ఫలితం లేదన్నారు. మండల కేంద్రంతో పాటు అభివృద్ధి చెందిన ఇందుకూరుపేటలో గ్రంథాలయం శిథిలావస్థ లో ఉందని దాని స్థానంలో నూతన గ్రంథాలయ నిర్మాణం జరిపి పాఠకుల మనోభావాలు కాపాడాలని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వీటిపై దృష్టి పెట్టి నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

నూతన గ్రంథాలయాన్ని నిర్మించాలి

గ్రంథాలయ అధికారి నాగరాజు



నిత్యం 40 మందికి పైగా పాఠకులు వస్తుంటారు. గ్రంథాలయం శిథిలావస్థకు చేరడంతో పాఠకులు రావడానికి భయ పడుతున్నారు. గ్రంథాలయ సంస్థలో నిధులు లేక జీతాలు సరిగా రావడం లేదు. పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లామని, దానిపై ప్రజాప్రతినిధులు స్పందించి నూతన గ్రంథాలయ నిర్మాణానికి స్వీకారం చుట్టాలని ఆశాభావం వ్యక్త పరిచారు.



మాట్లాడుతున్న తహశీల్దారు అంబటి వెంకటేశ్వర్లు

ప్రత్యేక టీములు ఏర్పాటు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మండలంలోని వివిధ గ్రామాల్లో చేపల సాగు చేస్తున్న రైతులు వాటికి ఆహారంగా చికెన్ వ్యర్థాలను వేస్తున్నారని, దానిని నివారించేందుకు మండలంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం వివిధశాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోవూరు ఎంఎల్‌ఎ శ్రీ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల కాలంలో మండలంలోని చేపల సాగు చేస్తున్న రైతులు విచ్చలవిడిగా వాటి ఆహారానికి చికెన్ వ్యర్థాలను వేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అందుకోసంగా మత్స్యశాఖ రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, చేపలసాగు చేస్తున్న రైతులకు చికెన్ వ్యర్థాలు వాడటం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అంతేకాకుండా రైతులకు నోటీసులు ఇవ్వడంతో పాటు హెచ్చరికలు జారీ చేస్తామన్నారు. అయినా కూడా చేపల సాగులో చికెన్ వ్యర్థాలను వినియోగిస్తే వారికి కేటాయించిన లైసెన్సులను మత్స్యశాఖ అధికారుల ద్వారా రద్దు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చికెన్ వ్యర్థాలను నివారించేందుకు అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలను తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీహరి, ఎస్‌ఐ సంతోష్‌రెడ్డి, విఆర్‌ఒలు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



వివరాలను నమోదు చేసుకుంటున్న అధికారులు

రీసర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పంచాయతీ పరిధిలో ప్రస్తుతం భూ సర్వే సంబంధించి రీ సర్వే కార్యక్రమం ప్రారంభమైందని, దానికి సంబంధించి రైతులు సహకరించాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రీసర్వే బృందం ఏ ప్రాంతానికి వస్తుందో ఆ ప్రాంతంలోని రైతులకు ముందు రోజే తెలియజేస్తామన్నారు. ఈ సర్వే జరిగే ప్రాంతంలో రైతులు పాల్గొని వారికి ఏమైనా సందేహాలుంటే ఈ సందర్భంగా నివృత్తి చేసుకోవాలన్నారు. సర్వే బృందం ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, సర్వే బృందం సభ్యులు ఉన్నారు.

చల్లపల్లి శ్రీనివాస్‌తో 'అళహరి'

ప్రజాశక్తి-కావలి



ఎపి మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాస్‌ను, ఎపిఎంఎస్ఐడిసి మంగళగిరి కార్యాలయంలో జనసేన కావలి ఇన్‌ఛార్జి ఆళహరి సుధాకర్ బుధ వారం కలిసి, వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు అత్యంత ఆప్తులు జనసేన పార్టీలో మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉండి మంత్రి నారా లోకేష్ గెలుపునకు జనసేన తరపున ఎంతో కష్ట పడి పని చేసిన వారు మెడికల్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

రహదారి భద్రతా నియమాలు పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి విలువైన ప్రాణాలు కోల్పోవద్దని ఆర్‌డిఒ పావని పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో డిఎస్‌పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్‌డిఒ పావని జెండాఊపి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి సిఐ గంగాధర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు పర్యవేక్షణలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పోలీస్‌స్టేషన్ నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు కొనసాగింది. అక్కడ విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ



ర్యాలీ ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ పావని

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యంగా జాతీయస్థాయిలో సంవత్సరంలో సుమారు 27వేలమంది నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి మరణించారని తెలిపారు. జిల్లాలో నెలరోజుల వ్యవధిలో సుమారు 45మంది మరణించారని 2వేలమంది గాయాల పాలయ్యారన్నారు. కాబట్టి ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలతో వాహనాలను నడపాలన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు మాట్లాడుతూ వాహనం నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అదేవిధంగా వెనక ఉన్నవారు కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మైనర్లకు వారి తల్లిదండ్రులు మోటార్ బైకులు ఇస్తూ ఉన్నారని, వారిపై కేసులు పెడతామని తెలిపారు. ఆటో డ్రైవర్లు ఓవర్ లోడ్‌తో డ్రైవింగ్ చేయవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు జిలాని, సాయి ప్రసాద్, టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పయ్యావుల మారుతి నాయుడు, ఎన్‌జిఒ వాగల శ్రీహరి, పయ్యావుల రామకృష్ణ, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

గీతాజ్ఞానయజ్ఞ సమితి ఆధ్వర్యంలో మండల స్థాయిలో బుధవారం శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విశ్వరూప సందర్శన యోగం 11వ అధ్యాయంపై పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో మొత్తం 25పాఠశాలలు పాల్గొన్నాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆత్మకూరుకు చెందిన 7వ తరగతి విద్యార్థిని చిరంజీవి, ఎం.మనస్విని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. 9, 10 తరగతి తరగతుల విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆత్మకూరుకు చెందిన ఎల్.చరణ్ మండలస్థాయిలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నాడు. మండల స్థాయిలో పాఠశాలకు పేరు తెచ్చిన ఈ చిన్నారులను గీతాజ్ఞానయజ్ఞ సమితి నిర్వాహకులు సామల సుబ్బరాయుడు, సామల యానాదిరెడ్డి రామయ్య స్వామి, నాగరాజు శర్మ తదితరులు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనంతలక్ష్మి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బిసి పెంచలయ్య విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు ఈ పోటీలలో శిక్షణ నిచ్చిన తెలుగు పండితులు మధుసూదన శాస్త్రిని ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం ప్రశంసించారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'



ఎస్ఎన్‌పేటలో..

ప్రజాశక్తి-ఎస్ఎన్‌పేట

మండల పరిధిలోని చౌటభీమవరం, రాజవోలు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని టి.రజిని ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వరి, శనగలో సస్యరక్షణ చర్యలు వివరించారు. వరిలో అంకురం ఏర్పడే దశలో 25 కిలోల మ్యూ ర్యట్ ఆఫ్ పొటాషియం వేయడం వల్ల గింజలు తేలిపోకుండా బరువుగా ఏర్పడతాయని తెలియజేశారు. అదేవిధంగా వరిలో ఎలుకల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఇఒ కె.చిరంజీవి, విఎఎ జి.మోహనకృష్ణ, పిహెచ్ఎ వి.విజయమ్మ, చౌట భీమవరం గ్రామ సర్పంచ్ పి.లక్ష్మీనరసయ్య, రైతులు పాల్గొన్నారు.



కొడవలూరులో...

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని తలమంచి దామేగుంట గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.సుజాత పాల్గొని మాట్లాడారు. రైతులకు ఊరిలో ఎరువుల యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. రైతులు చిరుపొట్ట దశలో వరి ఉన్నప్పుడు పటాష్ ఎరువులు వాడుకోవాలని సూచించారు. వరిలో కాండం తొలిచి పురుగు ఆశించి ఉందని దాని నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మీ, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎన్.ప్రసాద్, బి.లిఖిత, ఎంపిటిసి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు గల్లా.కృష్ణయ్య, జొన్న.ప్రభాకర్ రావు పాల్గొన్నారు.



కోవూరులో...

ప్రజాశక్తి-కోవూరు : వ్యవసాయం సాగు చేసే రైతులు నేషనల్ పెస్ట్ సర్వులెన్స్ సిస్టమ్ అనే యాప్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు, పడుగుపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సాంకేతిక విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాప్‌ను ఉపయోగించి పొలంలో పురుగులు గానీ, తెగుళ్లు గానీ, పోషకాలకు సంబంధించిన లోపాలు గానీ పైరుపై ఫొటో తీసి పంపినప్పుడు వెంటనే తెగుళ్లను గుర్తించి వాడవలసిన మందులను సిఫార్సు రూపంలో పొందవచ్చన్నారు. ఇటువంటి సాంకేతికతను రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ప్రస్తుతం చిరుపొట్ట దశలో ఉన్న పొలాలను ప్రతిరోజూ రైతులు గమనిస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రతిరైతు ఈ పంట నమోదు చేసుకుని ఈకెవైసి కూడా చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్వేతలేఖ, మౌనిక, తదితరులున్నారు.

బాలికల అక్రమ రవాణాపై అప్రమత్తం



ప్రజలతో మాట్లాడుతున్న జడ్జి వాణి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
బాలికల అక్రమరవాణా విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. వాణి సూచించారు. నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని ఆదేశాలతో బుధవారం పేడూరు గ్రామ పంచాయతీ కొలిదిబ్బ ఎస్టీ కాలనీ లో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా సివిల్ జడ్జి వాణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ బాలికల అక్రమ రవాణా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి తరలించి వ్యభిచార గృహాలకు తరలిస్తున్నారు. అంతేకాకుండా అక్రమంగా తరలించిన బాల బాలికలను భిక్షాటనకు, డ్రగ్స్ తరలించడానికి వాడుకుంటున్నారని జడ్జి వాణి చెప్పారు. ఈ నేపథ్యం లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనుమానితుల సమాచారం అధికారులకు ఇవ్వాలని తెలిపారు. అక్రమ రవాణా నిరోధ చట్టం 1986 ప్రవేశపెట్టబడిందని, ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాణి సూచించారు. అవసరం వచ్చినా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి సంప్రదించాలని వాణి సూచించారు. తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో కే. వెంకటేశ్వరరావు, రవీందర్ రెడ్డి, జి. నారాయణ, ఐటిడిఏ శాంత కుమార్ ఉన్నారు.


ఎంపిడిఒకు వినతి పత్రం అందజేస్తున్న ప్రసాద్

పాఠశాల విలీనం నిలిపివేయాలి

ప్రజాశక్తి - లింగసముద్రం
లింగసముద్రం పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ లోనీ పాఠశాలను ప్రైమరీ మోడల్ స్కూల్ కొరకు కలపడం నిలిపివేయాలని ఎంపీడీవో కట్టా శ్రీనివాసులకు లింగసముద్రం గ్రామ టిడిపి అధ్యక్షులు గాలంకి ప్రసాద్,కాలనీవాసులు బుధవారం వినతి పత్రం అందజేశారు.అంబేద్కర్ నగర్లో ఉన్న పాఠశాలలో ప్రస్తుతం 1, 2 తరగతులు నిర్వహించుచున్నారు. కాలనీలో నుండి లింగసముద్రం వెళ్లాలంటే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని దీనిని గుర్తించి పాఠశాలలను కలిపే చర్యలను నిలిపివేయాలని కోరారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందన్నారు. వర్షం కురిసినప్పుడు స్కూల్ లోపలికి వర్షపు నీరు రావడం వలన పిల్లలికి ఫీవర్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా బిల్డింగ్ పెచ్చులుగా ఊడి పిల్లల మీద పడుతున్నాయన్నారు. పాఠశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయాలని,తమ పిల్లలకు న్యాయం చేయాలన్నారు.



విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
రంగోత్సవ జిల్లాస్థాయి పోటీలలో ఓ విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచిన ప్రశంసలందుకున్న వైనమిది. పల్లిపాడు డైట్ కాలేజీలో జిల్లా స్థాయి 2024-25 రంగోత్సవ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో డ్రాయింగ్ విభాగంలో తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్.కె దస్తగిరి అనే విద్యార్థి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిని సాధించాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రియాజ్ అహ్మద్, డ్రాయింగ్ మాస్టర్ గజేంద్ర మరియు ఉపాధ్యాయులు దస్తగిరిని ప్రత్యేకంగా అభినందించారు.

'ఉపాధి' పనులను గుర్తించండి : ఎంపిడిఒ


మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి - లింగసముద్రం :మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు చెప్పారు.బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ అధికారులు సిబ్బందితో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు లేబర్ పని కల్పించాలని, రాబోయే కాలానికి పనులు గుర్తించాలన్నారు.సోప్ పీట్లు ఏర్పాటు చేయుటకు అడిగి తెలుసుకున్నారు.ఫారం పాండ్స్ అమత సరోవర్,సన్న కారు రైతులు గడ్డి పెంచుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి వివరించారు.ఈ సమావేశంలో ఈసి కోటయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు,క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి -గుడ్లూరు
తపాలా శాఖ ప్రవేశపెట్టిన పొదుపు పథకాలతోటి బీమా పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పోస్ట్మాస్టర్ హరికష్ణ పోస్టల్ వినియోగదారులకు తెలియజేశారు గుడ్లూరు బస్టాండ్ సెంటర్లు బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సెమినార్లు పోస్టల్ పథకాల గురించి వివరించారు రికర్రింగ్ డిపాజిట్ ఐదు సంవత్సరాల నుంచి పది సంవత్సరాల లోపు బాలికలికి సుకన్య యోజన పథకం 18 ఏళ్ల నుంచి 65 సంవత్సరాల లోపు వారందరికీ ప్రమాద బీమా పథకం గురించి తెలిపారు. ఏడాదికి 396 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా కింద పది లక్షలు రూపాయలు అందిస్తారన్నారు. సిహెచ్ వెంకటేశ్వర్లు ఎంపి హరికష్ణ పోస్ట్మాస్టర్ జి తిరుపతిరెడ్డి ఏబీఎస్ సిహెచ్ మహేంద్ర రెడ్డి డాట్ సేవక్ శ్రీనివాసులు ఏబీపీఎం సుబ్బమ్మ ప్యాకర్ పాల్గొన్నారు.


రోడ్డుపై పేడ దిబ్బలు వేసివున్న దశ్యం

రహదారులపై పేడ దిబ్బలు

ప్రజలకు అసౌకర్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
తోటపల్లిగూడూరు మండలం మల్లిఖార్జునపురంలో దోమలు విజృంభిస్తున్నాయి. సాయంత్రమైతే చాలు ప్రజలు తలుపులు, కిటికీలు తెరవాలంటేనే భయపడిపోతున్నారు. ఆరుబయట సైతం ఉండలేని పరిస్థితి నెలకొంది. అందుకు కారణం రోడ్లపైనే పేడ దిబ్బలు వేయడం ఒక కారణం కాగా, వీధుల్లో డ్రైనేజీలను రోజులు తరబడి శుభ్రపరచకపోవడం మరో కారణం. దాంతో దోమలు వేగంగా వృద్ధి చెందుతుండటంతో ప్రజలు విషజ్వరాలు, వ్యాధుల బారి నపడుతున్నారు. పేడ దిబ్బలు, మురుగు కాలువల వల్ల గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలు తున్నప్పటికీ ఆరోగ్య శాఖ సిబ్బంది అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయా ? లేవా ? అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వైద్యం అందక నిరుపేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితిని ఆరోగ్య సిబ్బంది దష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి ప్రయోజనం కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఓవైపు దోమలు, మరోవైపు దుర్గంధంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణణాతీతంగా మారాయి. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని దోమల బారి నుంచి తమ ఆరోగ్యాలను కాపాడాలని మల్లిఖార్జునపురంలో గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిందితుడిని విచారించిన పోలీసులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
కోర్టు ఆదేశాల మేరకు నమోదైన ఛీటింగ్ కేసుపై పోలీసులు విచారణ చేపట్టారు. జయవాడ రైల్వే శాఖలో టెక్నీషియన్ గా పనిచేస్తున్న యరగర్ల వాసుకు నుడా ప్లాన్ అప్రూవల్ చేయిస్తానని తోట పల్లిగూడూరు మండలం నరుకూరు గ్రామానికి చెందిన (నుడా లైసెన్స్ డ్) కెజిఆర్ ప్రాజెక్టు నిర్వాహకులు పాకం కిరణ్ కుమార్ మోసం చేశారు. కిరణ్ కుమార్ చేతిలో మోసపోయిన తనకు న్యాయం చేయాలని బాధితుడు యరగర్ల వాసు పోలీసులు, మున్సిపల్, నుడా అధికారులకు విజ్ఞప్తి చేశారు. వారు స్పందించక పోవడంతో చేసేదిలేక వాసు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు నెల్లూరు 5వ పట్టణ పోలీసులు కిరణ్ కుమార్ పై 465, 46 7, 471, 417 ఐపీసీ,156 (3) సిఆర్ పీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ మేరకు ఛీటింగ్ కేసులో నిందితుడు కిరణ్ కుమార్ను పోలీసులు విచారించారు. నిందితుడు కిరణ్ కుమార్ నుంచి డబ్బులు ఇప్పిస్తామని కేసు రాజీ చేసుకోవాలంటూ పోలీసులు బాధితుడు వాసుపై వత్తిడి తీసుకురావడం. తనకు డబ్బులు వద్దు నుడా ప్లాన్ అప్రూవల్ చేయిస్తే రాజీ చేసుకునేందుకు సిద్ధం అంటూ వాసు స్పష్టం చేయడం గమనార్హం.


శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది, రైతులు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - లింగసముద్రం
లింగసముద్రం పంచాయతీ పరిధిలోని రామకష్ణాపురం గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు.42 దూడలకి జీవార్మింగ్ (నట్టల నివారణ మందు) ఇచ్చారు. పలు గేదెలకు కత్రిమ గర్భధారణ చేయటం జరిగింది. చూడి పరీక్షలు నిర్వహించారు.ఎదకి రాని వాటికి మందులు ఇవ్వటం జరిగింది.బాగలేని గేదెలకి జీవార్మింగ్ చికిత్స అందించాము.ఈ పశు వైద్య శిబిరాలు 23న వెంగళాపురం, 24న యర్రరెడ్డిపాలెం, 25న,ఆర్ఆర్ పాలెం,27న మొగిలిచర్ల,28న గంగపాలెం,31న పెంట్రాలలో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. పశు వైద్య బందం బి.రమణమ్మపి. చౌడయ్య,టి.వినోద్ కుమార్ రైతులు దిడ్డి తిరిపాలు,చెంచేటి మాల కొండ్రాయుడు, చెంబేటి ప్రభాకర్,దాసరి మాల కొండయ్య, మాల్యాద్రి, ఆవుల మహేష్, జాజుల మనోజ్,దాసరి మహేష్ రైతులు పాల్గొన్నారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది..



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు
మండలంలోని కొండమూడుసుపాలెం, కంచరగుంట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో మంగళ వారం జరిగింది. రాము మాట్లాడుతూ ప్రస్తుతం వరి రకం కె ఎన్ ఎం 1638 చిరు పొట్ట నుండి కంకి దశలో ఉందని కావున రైతులు పైపాటుగా వేసే కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి యూరియా 50 కేజీ , పొటాష్ 20 కేజీలు ఒక ఎకరానికి వాడాలనీ, అవసరాన్ని బట్టి యూరియా వాడకాన్ని తగ్గించి వేసుకోవాలని సూచించారు. కొండమడుసుపాలెం గ్రామంలో మిరప పంట వేసిన పి.నరసింగరావు పంటను పరిశీలించారు. ప్రకతి వ్యవసాయాధికారి డి ధనమ్మ మాట్లాడారు. రెండు గ్రామాల గ్రామ ఉద్యానవన , వ్యవసాయ సహాయకులు ఎల్. రమాదేవి, కె శరత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ యార్డు అసిస్టెంట్ కె. అశోక్ , కొండముడుసుపాలెం గ్రామ సర్పంచ్ తుమ్మా.కోటేశ్వరమ్మ ,ఉప సర్పంచ్ పొడపాటి మహేశ్ ఉన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : పరకొండపాడు బసిరెడ్డిపాలెం పూరేటిపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పరకొండపాడు రైతులకు పొగాకులో ఆకు ముడత తెగులు నివారణకు పలు సూచనలు చేశారు. అనంతరం పూరేటిపల్లిలో పర్యటించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు అనీల్ , సాయిప్రకాష్ ఉన్నారు.


గుడ్లూరు రూరల్లో...

వృద్ధులను ఆదరించాలి

న్యూరాలజిస్ట్ డాక్టర్ హేమలత



ప్రజాశక్తి-నెల్లూరు

వద్ధులను ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ హేమలత అన్నారు. బుధవారం, హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో ముత్తుకూరు రోడ్డులోని రాదే గెస్ట్ హౌస్ ఇన్ లో "మెంటల్ హెల్త్ వర్క్ షాప్" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టరు హేమలత మాట్లాడుతూ మానసిక రోగాలకు ఒత్తిడి ప్రధాన కారణమన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేయాలన్నారు. చిన్నతనం నుండి విద్యార్థులు యువత తెలియని ఆనందం కోసం తమజీవితాన్ని బలి చేసుకుంటున్నారు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన ఆనందం కుటుంబంతో గడపడం పుస్తకాలు చదవడంలో సమాజసేవ చేయడంలో ఉందన్నారు. నారాయణ డెంటల్ కాలేజ్ హెచ్‌ఓడి డాక్టర్ నటరాజన్ కన్నన్ మాట్లాడుతూ తల్లిదండ్రులను ప్రేమించాలని అప్పుడే భారత సమాజం ప్రపంచంలో ఘన కీర్తిని సాధిస్తుందన్నారు. వసుదైక కుటుంబంగా పేరుందిన మనదేశం ఒంటరి కుటుంబంగా మారడం బాధ కలిగిస్తుందన్నారు. వివిధ రంగాల్లో సేవ చేసిన సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా సత్కరించారు. ఏ.జయప్రకాశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు శ్యామ్, రమేష్ పాల్గొన్నారు.

మహిళల సంరక్షణకు పటిష్ట చర్యలు : డిఎస్‌పి



మాట్లాడుతున్న డిఎస్‌పి రామారావు

ప్రజాశక్తి-నెల్లూరు

సమాజంలోని మహిళలు బాలబాలికల సంరక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి. కె. సిహెచ్ .రామారావు పేర్కొన్నారు. ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు బుధవారం నగరంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో జరిగిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, మహిళలు, బాల బాలికల సంరక్షణ చర్యలు, ఫోక్సో యాక్ట్, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ క్రైమ్ లపై కాలేజీ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ సి.ఐలు సి. కష్ణారెడ్డి, టి.వి.. సుబ్బారావు, ఎస్ఐ భాస్కర్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వసుంధర దేవి, ఏహెచ్‌టియు సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..



ట్రంకు రోడ్డులో ప్రచారం చేస్తున్న సిపిఎం నగర నాయకులు జి నాగేశ్వరరావు తదితరులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో ఫిబ్రవరి 1,2,3, తేదిలల్లో మూడు రోజుల పాటు జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలంటూ సిపిఎం పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు నగర, రూరల్ డివిజన్లలో ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బుధవారం 18,19,31వ డివిజన్ ప్రాంతాల్లో ఆయా డివిజన్ శాఖల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ, మహాసభల ప్రాముఖ్యతను వివరించి మహాసభలకు, చివరి రోజున నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో గాంధీబోమ్మ సెంటర్ నుంచి సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య , నగర కమిటీ నాయకులు కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావులు ప్రారంభించారు. ఈ ప్రాంతం నుంచి సిపిఎం సభ్యులు నాలుగు బృందాలుగా విడిపోయి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సుందర్య విగ్రహం వైపు, సండే మార్కెట్ వైపు , వి.ఆర్.సి సెంటర్ వైపు, కలెక్టరేట్ వైపు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు నరసింహా, చెంగయ్య, రషీదు, మూలం ప్రసాద్, శాఖ కార్యదర్శులు ఫయాజ్, ఎం.శ్రీనివాసులు, అశోక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. రూరల్ డివిజన్లలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర మహాసభలు 47 సంవత్సరాల తర్వాత నగరంలో జరుగుతున్నాయన్నారు. ఫిబ్రవరి 1 2 3 తేదీలలో 27వ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు హాజరవుతారు. మహాసభలను జయప్రదం



గాంధీ బొమ్మ సెంటర్‌లో ప్రచారం చేస్తున్న సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు , తదితరులు

ఇంటింటా ముమ్మర ప్రచారం - ప్రధాన సెంటర్లలో జెండాలు ఆవిష్కరణ

చేసేందుకు ఆర్థికంగా హార్దికంగా తోడ్పాటును అందించలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా సమగ్రాభివద్ధికి పాదయాత్ర నిర్వహించింది మత సామరస్యం కోసం ప్రజలందరినీ ఐక్యం చేసింది ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు తోడ్పాటును అందించలని కోరారు. సిపిఎం నాయకులు అల్లాడి గోపాల్,కట్ట సతీష్,మురళీ,కాంతమ్మ,పద్మ, రమణమ్మ,పెంచలమ్మ, కనకమ కుమారు, శ్రీనివాసులు,పెంచలయ్య, కత్తి. చిన్న,దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా 31వ డివిజన్‌లో నిర్వహించిన ఇంటింట ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివద్ధికి సిపిఎం చేపట్టిన పాదయాత్రలు, మత సామరస్యం కోసం ప్రజలందరినీ ఏకం చేసేందుకు చేపట్టిన ఉద్యమాలను వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న సిపిఎం మహాసభలను విజయవంతం చేసి భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు తోడ్పాటును అందించవలసిందిగా విజ్ఞప్తి చేసినారు ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు బి నాగేశ్వర్ రెడ్డి, 31 డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి మల్లా సుధాకర్, పార్టీ సభ్యులు ఎస్‌డి జబ్బర్, రమణారెడ్డి, మా భాష కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో..

సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు నెల్లూరులో జరుగుతున్న సందర్భంగా ప్రజలందరూ భాగస్వాములు అయి జయప్రదం చేయాలని సిపిఎం నేతలు విజ్ఞప్తి చేశారు. సిపిఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ బొమ్మ సెంటర్లో విస్తత ప్రచారం చేపట్టారు. విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య, సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్రంలో అనేక ఉద్యమాలకు పురుడు పోసి ప్రజలందరికీ స్ఫూర్తిగా నిలిచిన జిల్లా నెల్లూరు జిల్లా అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన జిల్లాగా ప్రత్యేకత ఉందన్నారు. అనేక భూ పోరాటాలు,సారా వ్యతిరేక ఉద్యమం,అక్షరాస్యత ఉద్యమం, కార్మిక పోరాటాలతో నెల్లూరు జిల్లా ప్రత్యేకత చాటుకుందన్నారు. 46 ఏళ్ల తర్వాత సిపిఎం రాష్ట్ర మహాసభలు నెల్లూరులో జరుగుతున్నాయని, ప్రజలందరూ భాగస్వాములు జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలం ప్రసాద్,షేక్. రషీద్,కె.చెంగయ్య,షేక్. ఫయాజ్,శాఖ కార్యదర్శులు ఎస్. అంకయ్య, టి. భాగ్యమ్మ, మట్టిపాటి శ్రీనివాసులు, అశోక్, మాలకొండేశ్వర రావు,గోతం. మురళీ, మనోజ్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



32వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, తదితరులు

మహాసభల జయప్రదానికి సమిష్టి కృషి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు :ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నగరంలో మూడు రోజుల పాటు జరిగే సిపిఎం 27వ మహాసభలు జయప్రదానికి సమిష్టి కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలో సిపిఎం రూరల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి క్రాంతి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఫిబ్రవరి మూడవ తేదిన విఆర్‌సి క్రీడా మైదానం నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు రెడ్‌షర్ట్ వాలంటీర్ల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం డాక్టరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఈ సదస్సుకు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. అదే విధంగా రూరల్ నియోజవర్గ పరిధిలోని అన్ని శాఖలు ఆయా డివిజన్లలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహిం చాలన్నారు. 24వ తేదిన సిపిఎం ప్రచార జాత రూరల్ ప్రాంతంలో పర్యటిస్తుందన్నారు. ఈ జాతా ప్రర్యటన సందర్భంగా ఆయా డివిజన్ల సిపిఎం శాఖ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, ప్రజా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. రెడ్‌షర్ట్ వాలంటీర్లుగా పాల్గొనే ప్రతి ఒక్కరు తమ పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలన్నారు. పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. రూరల్ లో నీ అన్ని మెయిన్ రోడ్లలో అన్ని సెంటర్లలో డెకరేషన్ చేసేందుకు అన్ని శాఖలు, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్ర మహాసభ సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఆత్మకూరు బస్టాండ్ నుండి మహా ప్రదర్శన ,వీఆర్సి గ్రౌండ్లో పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ బహిరంగ సభలో సిపిఎం ఆలిండియా, రాష్ట్ర అగ్ర నాయకులు నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు.